క్లుప్తంగా

త్రిశక్తి పీఠంలో సామూహిక అక్షరాభ్యాసం



అమ్మవారి సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

నందిగామ: మాఘ పంచమి సందర్భంగా పట్టణ శివారు పల్లగిరి గుట్టపై గల త్రిశక్తి పీఠంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలోని కనకదుర్గ, కనకమహాలక్ష్మి, జ్ఞాన సరస్వతి అమ్మవార్లకు ఆలయ అర్చకుడు రాజేష్ శర్మ వేకువజామునే పలు రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో విశేష పూజలతో పాటు సామూహిక అక్షరాభ్యాసాలు, తల్లిదండ్రుల పాదాభిషేక కార్యక్రమాలు జరిగాయి.అనంతరం విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలని వినతి



మంత్రి జోగి రమేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న వివిధ యూనియన్‌ల నాయకులు

ఇబ్రహీంపట్నం: కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని ఎన్టీటీపీఎస్‌లోని వివిధ యూనియన్‌ల నాయకులు గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వివరించాలని కోరారు. గత 20 ఏళ్లుగా సంస్థను నమ్ముకుని చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా అన్ని వ్యవస్థలు మూతపడినా మేము మాత్రం విధులు నిర్వహించామని గుర్తుచేశారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎండీ వాహెద్, షేక్ జానీషరీఫ్, మందా నాగమల్లేశ్వరరావు, ఉష, తదితరులు పాల్గొన్నారు.

బాలికల మదర్సా ప్రారంభం



మైలవరంలో బాలికల మదర్సాను ప్రారంభిస్తున్న జడ్జి షేక్ షిరీన్

మైలవరం: బాలికలు బాగా చదువుకుని అభివృద్ధి చెందాలని జడ్జి షేక్ షిరీన్ పేర్కొన్నారు. మైలవరం ఖాజాపేటలో జామియాతు రాబియా అబ్దుల్ ఖాదర్ బాలికల మదర్సాను గురువారం ప్రారంభించారు. బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, కుటుంబ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. విద్యతోనే గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ అబ్దుల్లా ఉనీసా, ఇమామ్‌లు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపురం నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న దుర్గాప్రసాద్‌స్వామిజీ, చలసాని ఆంజనేయులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): పాలప్రాజెక్టు సమీపంలోని శ్రీహనుమత్ దీక్షా పీఠం రాజగోపుర నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామిజీ, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వసంత పంచమిని పురస్కరించుకుని అభయ వీరాంజనేయ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, తమలపాకులతో పూజ నిర్వహించారు. అనంతరం 108 రోజుల హనుమత్ దీక్షలు గురువారం నుంచి లాంఛనంగా ప్రారంభమయ్యాయి. దుర్గా ప్రసాద్ స్వామిజీ చేతుల మీదగా దీక్షలను స్వీకరించారు.

ఉత్తమ డిజిటల్ అసిస్టెంట్‌గా జయస్వరూప్

తక్కెళ్లపాడు(జగ్గయ్యపేట): గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కుక్కల జయస్వరూప్ ఉత్తమ డిజిటల్ అసిస్టెంట్ అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలో కలెక్టర్ ఢిల్లీరావు చేతుల మీదుగా రెండవ సారి అవార్డు అందుకున్నారు. ఏపీ సేవా పోర్టల్‌లో అత్యధికంగా 4,600 సర్వీస్ సేవలు అందించటంతో అవార్డు దక్కిందని జయస్వరూప్ తెలిపారు. ఆయనను మండల అధికారులు, సచివాలయ సిబ్బంది అభినందించారు.

దేశ చరిత్రలో సువర్ణాధ్యాయం గణతంత్ర దినోత్సవం



నందిగామలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి భారత స్వాతంత్ర్య సముపార్జనలో అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ జయరాం, పలువురు అధికారులు పాల్గొన్నారు. రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి అజయ్, దుకాణదారులు పాల్గొన్నారు.

నందిగామ నియోజకవర్గంలో...

నందిగామ: నియోజకవర్గ వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవం గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, కోర్టులు, పోలీస్ స్టేషన్లు, బ్యాంకులు తదితర ప్రాంతాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. చిన్నారులకు మిఠాయిలు, చాక్లెట్లు, బిస్కట్లు పంపిణీచేశారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక కోర్టుల ఆవరణలో న్యాయమూర్తులు వి.శ్రీనివాసరావు, లక్ష్మీరాజ్యం, రమణారెడ్డి, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో రవీంద్రరావు, ఏసీపీ కార్యాలయం వద్ద ఏసీపీ నాగేశ్వర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌హెచ్‌ఓ సతీష్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ జెండా ఎగురవేశారు.స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొనని మువ్వన్నెల జెండాతో విద్యార్థులు చేసిన పలు విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో సమాజాభివృద్ధి

జగ్గయ్యపేట అర్బన్: స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధిలో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. గణతంత్ర దినోత్సవం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కమిషనర్ శివకోటేశ్వరరావుతో పాటు కౌన్సిల్ సభ్యులు, వార్డు సచివాలయాల సెక్రటరీలు, వలంటీర్లతో కలసి చైర్మన్ రాఘవేంద్ర జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో దేశం కోసం అసువులు బాసిన త్యాగధనుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేద్దామన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని ఉద్యోగులతో పాటు, సచివాలయాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రతిభా పురస్కార అవార్డులను చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్(బాజీ), పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మునిహీరా, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, గింజుపల్లి వెంకట్రామయ్య, కాశి అనురాధ, తన్నీరు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కార్యాలయంలో ఉన్న 6 వ సచివాలయంలో గణతంత్ర వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా, కమిషనర్ శివ కోటేశ్వర రావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు.

స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థల్లో జరిగిన వేడుకల్లో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ శిక్షణలో ఉత్తీర్ణులైన వారికి ఏ సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే గత నెలలో జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన వేడుకల్లో డైరెక్టర్లు పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఎస్‌జీఎస్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో కళాశాల ఏవో కె.సత్యనారాయణ రావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ జీడీవీ ప్రసాద్ పాల్గొన్నారు. స్పోర్ట్స్, గేమ్స్‌లో యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు, ఎన్‌సీసీలో ప్రతిభ కనపరచిన క్యాడెట్లకు సర్టిఫికెట్లను అందజేశారు. విజేత పబ్లిక్ స్కూల్‌లో స్కూల్ డైరెక్టర్ కేవీ దాసు, ప్రిన్సిపాల్ కేవీ రత్నం పాల్గొనగా వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

వాడవాడలా గణతంత్ర వేడుకలు

వత్సవాయి : గణతంత్ర వేడుకలు మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో ఎస్వీ ప్రసాద్, ఎమ్మార్వో వద్ద ఎంఈవో ఎల్.నాగరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అభిమన్యు, జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో హెచ్‌ఎంలు, వత్సవాయి పంచాయతీ కార్యాలయం వద్ద ఈవో ఇమామ్‌సాహెబ్, సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, సొసైటీల వద్ద కార్యదర్శులు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు బొగ్గవరపు వెంకటరాజారావు వత్సవాయిలోని కల్యాణమండపం వద్ద జాతీయ జెండాలను ఎగరవేశారు. చిన్నారులకు మిఠాయిలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాదెల రామారావు, వత్సవాయి, దబ్బాకుపల్లి, మక్కపేట సర్పంచ్‌లు భూక్యా సీతమ్మ, కొట్టె నగేష్, గుడేటి శారమ్మ, సొసైటీ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య, కాటేపల్లి రవి, నాయకులు కనగాల రమేష్, చింతకుంట్ల వెంకటరెడ్డి, గుండం రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

పెనుగంచిప్రోలు: మండలంలో 74 వ గణతంత్ర దినోత్సవ గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాయలంలో ఎంపీడీవో ఎస్వీ ప్రసాద్, తహసీల్దార్ కె. లక్ష్మీకల్యాణి, తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి పి.ఇందిర, ఎస్ఐ ఎస్.హరిప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి శ్యామ్, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయిలు, వసతి గృహాల్లో వార్డెన్లు , జెడ్పీ హైస్కూల్స్‌లో హెచ్‌ఎంలు, మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ రవీంద్రనాయక్ జాతీయ జెండా ఎగుర వేశారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, ఎంపీపీ మార్కపూడి గాంధీ, డీసీఎంఎస్ డైరెక్టర్ గింజుపల్లి రవికుమార్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, పూసల సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, పీఆర్ ఏఈ సుందరరామయ్య, ఏపీఓ తిరుపతయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..

జగ్గయ్యపేట: గణతంత్ర వేడుకలు మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ పతాకం రెపరెపలాడింది. స్వాతంత్ర్య సముపార్జనకు ప్రాణాలర్పించిన మహనీయుల చిత్రపటాలకు అధికారులు, నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. చిల్లకల్లు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో జయచంద్ర, గరికపాడు చెక్‌పోస్టు వద్ద ఇన్‌చార్జ్ ప్రసాద్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ దుర్గాప్రసాద్ జాతీయ జెండాలు ఎగరవేశారు. గండ్రాయి, చిల్లకల్లు, అనుమంచిపల్లి, పోచంపల్లి, గౌరవరం గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది జాతీయ జెండాలను ఎగరవేశారు. ధర్మవరప్పాడుతండ గ్రామంలో మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా జగ్గయ్యపేట పట్టణంలోని సప్తగిరి కార్యాలయంలో ఎస్టీవో ప్రపుల్లకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కంచికచర్లలో...

కంచికచర్ల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.రాజకుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ నాగుల్‌మీరా, ఆర్ఐ శిరీష, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పెండ్యాల స్కూల్‌లో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక నెహ్రూబొమ్మ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నన్నపనేని నరసింహారావు, ఏఎంసీ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ కోటేరు మల్లేశ్వరి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సుబ్రహ్మణ్యం జాతీయ జెండాలు ఎగురవేశారు.

అంబేద్కర్ సెంటర్‌లో జర్నలిస్టుల సంఘ అడ్‌హాక్ కమిటీ సభ్యుడు నన్నపనేని సాంబశివరావు జాతీయ జెండాను ఎగురవేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని పరిటాలలో సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, మోగులూరులో బండి జానకిరామయ్య, గండేపల్లిలో సర్పంచి రవికుమార్ జాతీయ జెండాలు ఎగురవేశారు. స్థానిక మిక్ టెక్నాలజీ, అమ్రిత సాయి, ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వీరులపాడులో...

వీరులపాడు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, ఆయా ప్రధాన కూడళ్లలో గురువారం జాతీయ పతాకం రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో అరుంధతీ దేవి, ఎంపీపీ కోటేరు లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విక్టర్‌బాబు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సోమేశ్వరరావు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద ఏపీవో జనార్దన్, ఆయా కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండలంలోని జుజ్జూరు గ్రామంలో సర్పంచ్ రమావత్ కోటి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, పసుపులేటి సాయిబాబు, నరసింహారావుపాలెంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు శీలం రమణారెడ్డి, పచ్చాల కోటేశ్వరరావు, అల్లూరులో సర్పంచ్ బందెల రాణి, మాజీ సర్పంచ్ కోటేరు సూర్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కోటేరు విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, జయంతి గ్రామంలో సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జంగా కోటిరెడ్డి గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్నారు.

త్యాగధనుల ఆశయాల సాధనకు కృషిచేద్దాం



పేటలోని విజ్ఞాన్ స్కూల్లో మాట్లాడుతున్న కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు

జగ్గయ్యపేట అర్బన్: స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధిలో ముందుకు సాగాలని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. గణతంత్ర వేడుకలు పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కోదాడ రోడ్‌లోని కేడీసీసీ బ్యాంక్ కార్యాలయంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తన్నీరు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వేచ్ఛాయుత భారతావని కోసం మహానుభావులు చేసిన త్యాగాలను గుర్తుచేశారు. రైతులకు, ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, బ్యాంక్ మేనేజర్ కమలాకార్, సూపర్‌వైజర్ ప్రసాద్, సొసైటీ చైర్మన్ తూమాటి నాగేశ్వరరావు, బ్యాంక్ సిబ్బంది, సొసైటీ సెక్రటరీ నారాయణరావు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న పలువురు న్యాయమూర్తులు



ఆర్డీవో కార్యాలయం వద్ద జెండా ఎగరవేస్తున్న ఆర్డీవో రవీంద్రరావు



గణతంత్ర దినోత్సవాల వేడుకలలో భాగంగా విద్యార్థులు చేస్తున్న విన్యాసాలు



డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, నాయకులు



ధర్మవరప్పాడు తండాలో భరతమాత వేషధారణలో విద్యార్థినులు



కంచికచర్లలో గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తహసీల్దార్ రాజకుమారి



జెండా ఆవిష్కరణలో కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తదితరులు



వత్సవాయిలో ఎమ్మార్వో వద్ద జెండా ఆవిష్కరణలో ఎంఈవో నాగరాజు



జెండా ఎగుర వేస్తున్న ఎంపీడీఓ, పక్కన జెడ్పీటీసీ, ఎంపీపీ, తదితరులు



తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద గణతంత్ర వేడుకల్లో చైర్మన్ చెన్నకేశవరావు, సిబ్బంది



చిల్లకల్లు ఎంపీడీవో కార్యాలయంలో మహనీయులకు నివాళులర్పిస్తున్న సిబ్బంది

నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ధ్యేయం



రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న విప్ ఉదయభాను

ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. రూ.14 కోట్ల తో పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ నుంచి చిల్లకల్లు వరకు నిర్మిస్తున్న ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులు, పట్టణంలో రూ.5 కోట్లతో ఊర చెరువు అభివృద్ధిలో భాగంగా వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను గురువారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పనులను త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి వసతులతో టిడ్కో గృహాలు....

పూర్తి స్థాయి వసతులతో టిడ్కో గృహాలు అందిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. బలుసుపాడు రోడ్డులోని టిడ్కో గృహ సముదాయాన్ని గురువారం ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంత పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేసే ప్రక్రియలో వేగం పుంజుకుందన్నారు. అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్ది లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా లబ్ధిదారులపై భారం మోపుతూ ఎన్నికల ముందు అరకొరగా టిడ్కో ఇళ్లను చేపట్టిందని పేర్కొన్నారు. నేడు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తి మౌలిక సదుపాయాలతో వీటిని సిద్ధం చేసి లబ్ధిదారులకు అందిస్తుందని చెప్పారు. నిరుపేదలు సగౌరవంగా జీవించే స్థాయిలో అన్ని వసతులతో పూర్తి చేసి మరి కొద్ది మాసాల వ్యవధిలో అందిస్తామని తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్(బాజీ), తన్నీరు నాగేంద్ర తదితరులున్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట క్రతువు ప్రారంభం



ప్రతిష్ఠించనున్న దేవతా విగ్రహాలతో శోభాయాత్రకు సిద్ధమైన వాహనం

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోగల వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ ప్రాంగణంలో నిర్మించిన ఉత్తర ముఖ శ్రీవేంకటేశ్వర దేవాలయంలో శ్రీవారు, గరుత్మంత, జీవధ్వజ, విమాన శిఖర ప్రతిష్ఠా మహా కుంభాభిషేకం మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామివారి మూలవిరాట్ విగ్రహం, ధ్వజస్తంభాన్ని మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాల నడుమ గొల్లపూడి పురవీధులలో శోభాయాత్ర జరిగింది. దేవాలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి దేవతి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాకుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు గొల్లపూడిలోని కృష్ణానది ఘాట్ నుంచి జలాలను తీసుకువచ్చి శ్రీవారి మూలవిరాట్‌కు అభిషేకించిన తరువాత పంచామృతాలతో అభిషేకం జరుగుతుందని తెలిపారు. దేవాలయ నిర్మాణ దాత నీలి సతీష్‌కుమార్, జొన్నలగడ్డ శివప్రసాద్, నీలిశెట్టి చెన్నకేశవులు, వెంకన్న ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

756 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం



త్రిశక్తి పీఠంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): బస్టాండ్ సమీపంలోని శ్రీ కాళీ మాత అమ్మవారి దేవస్థానం(త్రిశక్తి పీఠం) ఆవరణలో గురువారం శ్రీ పంచమిని పురస్కరించుకుని అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, లక్ష్మీగణపతి హోమం, సరస్వతీ హోమం నిర్వహించారు. అనంతరం 756 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు పెన్నులు, పుస్తకాలు, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జి.పుల్లయ్య, కె.జగదీష్‌కుమార్, ఆలయ సూపరింటెండెంట్ ఎ.మధుసూదనరావు, ఆధ్యాత్మిక సలహాదారుడు విజయకిరణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నందిగామ డివిజన్

79950 92114 (నందిగామ)

99122 20547 (జగ్గయ్యపేట)

Office mail : sakshiads@gmail.com